దేశహితమునకువ్యతిరేకవిధ్వంసనపూరు రాజకీయకార్యక్రమ మేదియున్నను ధైర్యముతో నెదుర్కొనని లౌకికపరిజ్ఞానము ప్రజలలో నశించకుండుగాకయనిశ్లేషిచ్చరించి ఆయన ఉపన్యాసము పూర్తిచేసెను.

పశ్చిమోత్తరప్రాంతముల రాష్ట్రములో వివిధ పక్షముల బలాబలములు

పెషావరు, ౧౭.

పశ్చిమోత్తరపు సరిహద్దురాష్ట్రపు అసెంబ్లీలో వివిధపక్షములబలము ఇట్లున్నదని తెలియుచున్నది.

సర్ అబ్దులుఖయూం యొక్కపెటీ ముస్లిం నేషనలిస్టుపార్టీ [ప్రజాసామ్యపక్ష బలగురుకర్త్యులతోసహా]	౨౦
కాంగ్రెసు	౧౯
హిందు—సిక్కు జాతీయపక్షం	౮
ముస్లిం ఇండిపెండెంటు	౧
ఏపార్టీకిచెందని ముస్లిం	౧
	౫౦

ఇద్దరు ముస్లిం ఇండిపెండెంట్లును సర్ అబ్దుల్ ఖయూంపక్షమున చేరుటకు అంగీకరించినారని తెలియుచున్నది.

౧౯౩౫వ సంవత్సరపు ఫ్యాక్టరీ నివేదిక

న్యూఢిల్లీ: మార్చి౧౮.

ఇండియా ప్రభుత్వమువారు ప్రచురించిన ౧౯౩౫సంవత్సరపుఅంకెలను అమలులోనికివచ్చిన ఫ్యాక్టరీచట్టమువలన జరిగిన మేలుస్పష్టపడుచున్నది.

ఫ్యాక్టరీలలో పని చేయుకాలపరిమితి వారమునకు ౬౦గంటలనుండి ౫౪గంటలకు యీచట్టమువలన తగ్గింపబడినది.

అంతేగాక ౧౯౩౫మొదలు౫సంవత్సరముల కాలము రోజునకు౫౪గంటలుమాత్రమే పనిచేయవలయునని యీచట్టము నిర్ణయించినది.

ఫ్యాక్టరీలో తయారైనవస్తువులవ్యాపారము బాగుగాసాగుటవలన; ఎక్కువమందికి ఉద్యోగములుకూడ దొరకినవి.

ఫ్యాక్టరీలలో పనిచేయు స్త్రీలసంఖ్య కొంచెము పెరిగినది—కాని, బాలురసంఖ్య బాలతగ్గినది.

ఫ్యాక్టరీలలో జరుగు ఆపాయములుమాత్రము మునుపటి సంవత్సరముకంటె కొంచెము ఎక్కువైనవి.

హల్లరు, షెల్లరు, పిండిమరలు, చిల్లకొట్టాట్లు, నీళ్లపంపులు, పుల్లీలు, షాఫ్టింగులు మొదలగు మిషనరీసామానులు సరసమైన ధరలో మావద్ద చిక్కును.

డి. దక్కన్ మిల్ స్టోర్సు
౬౦ ఎ. జేమ్సుస్ట్రీటు
సికిందాబాదు

స్వతంత్ర జీవనము

పైఉద్దేశమును నెరవేర్చుకొనుటకు అచరణయందుంచుటకును మావలన నిజమైన ఆలోచన సహాయమును పొందుడు.

మైసూరు ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్

(హెడ్డాఫీసు-బెంగుళూరు)

మావద్ద జీవితావసరముల విషయములో పాలిసీలుచాలా సులభపద్ధతులపైన విక్రయింపబడును దీనిలోనే మానేర్పరితనము మావిజయముయొక్క రహస్యము ఇమిడియున్నది. జిల్లాలలో అధికజీతములమీదగాని లేక కమీషనుమీదగాని అర్హులైన ఏజన్లు కావలసియున్నారు. వివరములకు:—

మిస్టరు వి-జ-జనార్ధనరావు
ము. ఫు. వ, హైదరాబాదు స్థానిక నిర్వాహకుడు
ముసాహబ్ మంజిల్ అబిడ్‌రోడ్డు హైదరాబాదు
} కే. వెంకయ్య
చీఫ్ ఏజంటు

THE MYSORE INSURANCE Co. Ltd. ... CITY

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

గో:— చందానంబరు తమపత్రికపొట్లముపైన వుండును.

టెపోలీలో ముసోలినీ బెదిరింపులు

ట్రిపోలీ; మార్చి ౧౮:—

[illegible] ఇటలీనియంత సిన్యర్ ముసోలినీ ట్రిపోలీపంత [illegible] పారంభోత్సవము జరిపినాడు.

[illegible] బాలిమని నిజరు కిలావిగ్రహము [illegible] ఆవిర్భవించు నర్పులు లిబియాలోని మహమ్మదీయులు విపరీతమయిన రాజభక్తులని చెప్పెను. అబిసీనియా [illegible] ప్రభుత్వమువారు కలిసి ఇటలీ దేశము [illegible] రించవలెనని తలచుచున్నారని చెప్పుచు, "అనివయము చేయ నవసరమేమి, నే [illegible] పారపాటుపడుటా [illegible]

అబిసీనియాప్రజల చిత్రవధ

ఇటలీవారి అన్యాయములు

లండన్; మార్చి ౧౯:—

మార్షల్ గ్రజియానిపై అబిసీనియా విప్లవకారులు బాంబువేసినతరువాత ఇటలీప్రభుత్వమువారు అబిసీనియాప్రజలతో వ్యవహరించిన [illegible] రయొగా [illegible] వచ్చినవి. అవిసయమై కౌంటర్ బరీ ఆర్చిబిషప్ ప్రభువులసభలో ఉపన్యసించుచు తెల్పిరిందివిధముగా చెప్పిరి.

మార్షల్ గ్రాజియానిపై బాంబువేయబడిన తరువాత ఇటలీ ప్రభుత్వమువారు సైనికులకు తమ ఇష్టమువచ్చినట్లు ప్రజలను [illegible] వలెనని ఆజ్ఞ యిచ్చిరట— ఆఆజ్ఞప్రకారము [illegible] దినములు [illegible] సైనికులు ప్రజలను నిర్దయగా వధించిరి— [illegible] సైనికులు పిస్తోళ్లు, [illegible] బాంబులు మొదలగు ఆయుధములను గొని ప్రజలపై యుద్ధము జరిపిరి— ఆయుధములు [illegible] చిత్రవధ కావించినారు.

[illegible] సైనికులు గ్రామములోని గుడిసెలకు నిప్పంటించిరి— గుడిసెలనుండి పారిపోవలసినవారిని తుపాకులతో కాల్చిచంపినారు—

[illegible] మంది [illegible] వరకు ప్రజలను హత్యచేసిరని [illegible] చేయుచున్నారు.

[illegible]

వైద్యుని లక్షణములు

డాక్టరు తిరుమూర్తిగారి ఉపదేశములు

ఏలూరు: మార్చి ౧౫:—

"వైద్యసంఘములను ఏర్పరచుట అవసరము, కానివాటిని వర్తకవృత్తిగా గాని, వర్తకసంఘములుగా గాని చేయవలసినపనిలేదు. మనకును మనరోగులకును ఏవిధమైన వర్తకవ్యవహారము వుండకూడదు. మనము ఎప్పుడు మనవద్దకువచ్చిన రోగివద్ద ఫీజు తీసుకొందుమో అంతటితో మనకు రోగియందుగల బాధ్యతతగ్గిపోవును. మనవద్ద ఏమియును గుణము కనపడకపోవుటచే, మనవద్ద ఔషధసేవనముమాని ఆరోగి ఇంకొక మనసోదరవైద్యునివద్ద [illegible] పొందవచ్చును. లేకతన యిష్టమువచ్చినమందు సేవించవచ్చును. కావున ఫలము వదలినంతమాత్రమున ఆరోగియందుమన బాధ్యత పోగొట్టుకొనరాదు. మనము ఎల్లప్పుడు అతని ఆరోగ్యమునుగూర్చి తెలుసుకొనుచునే యుండవలయును. అతడుపూర్తి ఆరోగ్యమును పొందవలసినదని, పొందినయెడల ఏవిధముగా పొందినది, ఇత్యాదివిషయములు కనుగొనవలయును. ఆవిధముగాచేసి మనముమనసోదర వైద్యులవద్దనుంచి అనేకరహస్యములు తెలుసుకొనవలసియుండును. ఇంకనుఅనేకములైన చికిత్సలు గ్రహించవలసియుండును" అని పశ్చిమగోదావరిజిల్లా వైద్యసమ్మేళనముయొక్క వార్షికోత్సవమునకు, అధ్యక్షతవహించిన మదరాసు మెడికలు కాలేజిపాథాలజి ప్రొఫెసరు డాక్టరు టి. యస్. తిరుమూర్తిగారు నిన్నటిదినము ఏలూరు టవునుహాలులో పశ్చిమగోదావరిజిల్లా వైద్యసమ్మేళనముయొక్క వాలుగవవార్షికోత్సవము నకధ్యక్షతవహించి నుడివిరి.

కులభేదములను పాటించుట వైద్యులకు తగదనియు తిరుమూర్తిగారిట్లు చెప్పిరి.

"మంచి అభివృద్ధిలోనున్న ఇంగ్లండు అమెరికాదేశములలో బ్రిటిషు మెడికలుఅసోసియేషనులు, అమెరికను మెడికలుఅసోసియేషనులు దిట్టముగ ఏర్పాటుచేయబడిన ప్రభుత్వముయొక్కయు, ప్రజలయొక్కయు గౌరవమునుపొందుచున్నవి. ఈరెండు పెద్దసంస్థలలోను కులపక్షపాతము మనలో కులపక్షపాతమువుండి సాంఘికాభివృద్ధికి, రాజకీయాభివృద్ధికి చెరుపు చేయుచున్నది. కులభేదముల వినాశముచకు మనము తగిన మార్గములు కనుగొనుటచాల అవసరము.

కత్తులతోనే ప్రపంచశాంతి

సాధించదలచినగోరింగుగారిప్రగల్భములు

లండన్: మార్చి ౧౯:—

"పదకత్తులకు పదును పెట్టవలెను— వాటితోనే ప్రపంచశాంతి సిద్ధించును—" అని జనరల్ గోరింగు జర్మనీయుద్ధమంత్రి కార్యాలయమునకు సమావేశమునందు జర్మన్ ప్రజలకు ఉపన్యసించుచు చెప్పెను—

"జర్మని అభివృద్ధికొరకై జర్మన్ సైనికులు పోరాడుటకు సిద్ధముగానున్నారు— హిట్లర్ ఏమి ఆజ్ఞయిచ్చిన అది నెరవేర్తుము— అయితే పైగాని, జర్మనీపై గాని ఎదురుతిరుగదలచినవారు ఈవిషయము తెలుసుకొనవలెను— సైనికులందరు ఆయువను సంరక్షించుటకు సిద్ధముగానుందురు"

తిరువాన్కూరు దేవాలయ ప్రవేశప్రకటనాజ్ఞాపిక లగు టపాచీట్లు

తిరువాన్కూరు: మార్చి ౧౮

తిరువాన్కూరు దేవాలయప్రవేశ ప్రకటనను [illegible] తిరువాన్కూరు సంస్థానమువ ప్రత్యేకముగ [illegible] చేసిరి. ఇవి మార్చి [illegible] వాడుకలోనికివచ్చును.

అమెరికాలో కార్మికులకు పెన్షన్లు

వాషింగ్టన్: మార్చి ౧౮:—

వృద్ధాప్యములో కార్మికులకు పెన్షనులు ఇచ్చుటకై అమెరికా ప్రభుత్వమువారు కార్మికులజీతములపై నూటికి ౩౫ వంతున పన్ను విధింపనిశ్చయించిరి. ఇందుకు రైల్వేకంపెని కార్మికులసంఘములు సమ్మతించినవి. పన్నులో సగము కార్మికులు చెల్లించవలెను, సగము యజమానులు చెల్లింతురు.

సైనిక శాసనము

[రాయిటర్]

జెరూసలెమ్: మార్చి ౧౮

జెరూసలెం పట్టణమంతటను, మునిసిపల్ సరిహద్దులలోను సైనికశాసనమును మరల ప్రకటించిరి. ఈనాటిరాత్రినుండి ప్రతిరాత్రి 2 గంటలనుండి ఉదయం ౫ గంటలవరకు అమలులోనుండును.

బాయిలర్ పగులుట ౪౦౦ మంది పిల్లలుమాడుట

టైలర్ [టెక్సస్] మార్చి ౧౮

అమెరికాలో టెక్సాసుకు ౧౫ మైళ్లదూరములో బాయిలర్ పగులుటవలన, అచ్చటి పాఠశాలా భవనములో కొంతభాగము కూలిపడినదియు, మూడువాలుగువందలమంది బడిపిల్లలు చనిపోయినారని తెలియుచున్నది.

మంటలను అర్పుసాధనములను, డాక్టర్లను, నర్సులను అచ్చటికి తరలించుచున్నారు.

మృతులలోని మొత్తము చావుసంఖ్య ౧,౫౦౦ అని అనుచున్నారు.

ఈజిప్టులో విద్యార్థులకు పోలీసువారికి సంఘర్షణ

కయిరో: మార్చి ౧౮

కొన్ని రాజకీయములైన చిక్కులవలన పోలీసువారికిని విద్యార్థులకును గిజాలో సంఘర్షణ జరిగినది. చాలమంది విద్యార్థులు గాయపడినారు.

అచటిపరిస్థితులు విషమించుటచేత ప్రభుత్వమువారు కయిరోనుండి సుద్రిపుఖాలలను సేన అనుపంపినారు. ఇంతలో కయిరోలోని కొంతమందివిద్యార్థులు [illegible] కార్యాలయములను ముట్టడించినారు. కొంతమంది పోలీసువారికిని కొంతమంది విద్యార్థులకును గాయములు తగిలినవి.

[illegible]

—అం. శ్రీ. ర. మ. ము.

—

అంతర్విశ్వవిద్యాలయ సంఘము [Inter-university Boards] నకు ఆంధ్రవిశ్వకళా పరిషత్పక్షమున కట్టమంచిరామలింగారెడ్డిగారు అగ్రాసనాధిపతిగా నెన్నుకోబడిరి. మంచిది. అట్లయినను, అఖిల భారతసంఘమునకు నాయకత్వమును బొందుట మనకందరకును సంతోషప్రదమే కాని రెడ్డిగారు భారతవర్ష మేధావంతులలో గణింపదగినవారు. కాని [illegible] ఎన్నికలలోనే పెనుపోటు పొడిచిన తరువాయిందియే. ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు వ్యతిరేకముగ, మద్రాసు ప్రభుత్వమంత్రిత్వమునకు [illegible] ఇంకొకవిశ్వవిద్యాలయమునకు ఉపకారము చేసెడు అవకాశము రెడ్డిగారి కేర్పడినందులకు ఆనందించెదను.

రెడ్డిగారికి బందరులో పోయిన సన్మాన పత్రమిచ్చియుండిరి. అందువిడిపోయిన రాయలసీమ జిల్లాలనుబట్టి ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు [illegible] నిష్పాక్షికముగ నడపవలదని జ్ఞాపకము చేసెను. రెడ్డిగారు సమాధానమిచ్చుచూ ఆంధ్రభూమియంతయు ఒకటేగానుండు యత్నములో తమకు సంపూర్ణవిశ్వాసమున్నదని స్పష్టపరచిరి. యీమధ్యనే [illegible] జిల్లా చిత్తూరులో రెడ్డిగారి అధ్యక్షతన ఆంధ్రమహాసభ [illegible] శ్రీరామస్వామివేంకటాచలపతి మాట్లాడుచూ "సీడెడు జిల్లాలప్రతినిధులమగు మాకు [illegible] రాయలసీమ జిల్లాల సభలలో [illegible] అను ప్రధానవిధిగా [illegible] కట్టమంచివారు చెప్పిరి. రాయలసీమవారికి రెడ్డిగారి ఆంధ్రాభిమానము అనుమానింపదగినది కాదు.

* * * *

కాకినాడ వాస్తవ్యులైన బుర్రా వెంకటప్పయ్యపంతులు ఎం.ఎ., ఐ.సి.ఎస్. గారు బొంబాయిరాజధానిలోని కొల్హాపురజిల్లా అసిస్టెంటు కలక్టరుగా నున్నారు. వీరిని ఢిల్లీలో ఇండియా ప్రభుత్వపు డిప్యూటీ సెక్రటరీ అఫ్ కామర్సు" ఉద్యోగములోనికి తీసికొనుటకు సిఫార్సు చేసిరనియు త్వరలోఅపదవిని పొందెదరనియు తెలియుచున్నది. తిరిగియింకొక ఆంధ్రప్రముఖునకు ఉన్నతోద్యోగము లభించుచున్నది.

* * * *

ఆంధ్రాభిమాన అతివాదరాష్ట్రము కొంటి [illegible] ఆట్టాయొన్నవారును [illegible] యొనదానియందు. ఉన్నతో [illegible] రాష్ట్రములలో కాంగ్రెసు పార్టీ అధికసంఖ్యాకులతో ఏలరా [illegible] "ప్రజాపార్టీ" ఎందుకు [illegible] సంపూర్ణస్వాతంత్ర్యసంపాదనమే భారతదేశమున్న స్థానమని [illegible] ఎన్నికలందు [illegible] మాట్లాడుచు [illegible] కాకినాడ కాంగ్రెసువారు [illegible] పురపాలక సంఘమువారు [illegible] కాంగ్రెసు [illegible] సమాధానముగా [illegible] భారతీయుడనియు తెల్పుట [illegible]

కారణాగా చెప్పవచ్చునను కోపముతో తన అచంచలదేశభక్తిని ప్రకటించెను. బంగాళమువొక్క తత్వ మెట్టుకదపటు మున్నదనగా అచటహిందువులలో అత్యధికసంఖ్యాకులు అతివాదదేశభక్తులు, మహమ్మదీయులలో విశేషసంఖ్యాకులు స్వకులాభిమానులు. మౌలానా అబుల్‌కలామ్ అజాదువంటి ప్రసిద్ధకాంగ్రెసు నాయకులు అనేకులు మహమ్మదీయులలో లేరని చెప్పను. పశ్చిమోత్తరరాష్ట్రములో డాక్టరుఖాన్ సాహేబు, అబ్దుల్‌గఫారుఖాను మొదలగు నవ సిరిహ్యాదయులు.

* * * *

౧౯౦౫ లోని వందేమాతరోద్యమమునుండి యింతవరకు బెంగాలుహిందువులలో ఎంతెంతమహాత్యాగములు చేసినవారున్నారో గదా! వారిలో కొందరిరాజకీయపద్ధతులతో మనమేకీభవించక పోయినను వారి అచంచల దేశభక్తిని కొనియాడితీరవలెను. ఎందరో ఆరి సంధములకేగిరి. ఎందరో విచారణలేకుండా కారాగారములలో మ్రగ్గుచున్నారు. నిజముగా ట్లాడుకొనవలసిన మనఆంధ్రులకన్న గొప్పత్యాగము బెంగాలీయులు చేయగలిగిరి. వంగీయుల ప్రత్యేకత వారి రాష్ట్రీయాభిమానము వారి వంగభూమియందును ఒకేరాష్ట్రములో యుండితీరవలెనను పట్టుదల కలిగి సాధించగలిగిరి.

* * * *

మదరాసు శాసనసభా కార్యనిర్వాహకుల ఎన్నిక జరిగినది. అనుకొన్న ట్లే సి. రాజగోపాలాచార్యులుగారు ప్రధాననాయకులుగా నెన్నుకోబడిరి. ఈఎన్నిక ఏకగ్రీవముగ జరిగినది. కార్యాలోకముగా అపద్ధతు ప్రకాశంపంతులుగారధ్యక్షులుగా కూర్చొనిరి. ఉపనాయకులుగ టంగుటూరిప్రకాశం, ఎ. వేదరత్నపిళ్ళే, కె. రామునిమేనన్ గార్లును, కార్యదర్శులుగను, కొండా వేంకటప్పయ్య డాక్టరు యు. రామారావు [కర్నాటకుడు] ఎ. రామనాథ గార్లు ఎన్నుకోబడిరి. విప్పులుగా—ఎ. కాళేశ్వరరావు [పథానుడు], వెన్నెటి విశ్వనాథం, మాగంటి బాపినీడు, బెజవాడ గోపాలరెడ్డి, కె. కోటిరెడ్డి, దుర్గాబాయి ఎం. భక్తవత్సలనాయుడు, ఎల్. ఎస్. వరదాచారి, సి. పి. సుబ్బయ్య, ఎం. రాఘవమీనన్, కె. ఆర్. కారంతు ఆర్. ఎస్. వెంకటరామయ్యరుగార్లు, కోశాధిపతి నియమిత్తులైరిగారు. కార్యవాదులైన ఆర కవారు అనుకొనవచ్చుగలిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయవుబిలు శాసనసభకు మున్నతని ఓట్లు తీసుకొనుచుండెను [illegible] పలడ" ని కేరళ మును వ్యతిరేకించిన డాక్టరు సుబ్బరాయను, పట్టాభిమూర్తి గార్లు, ప్రకాశంగారి (ఆంధ్రులకు) ఏకగ్రీవమైన తోడ్పాటునకు (నాయకుని ఎన్నికలో) పంతులుగారికి ప్రోత్సాహములు గావించిరి. రాజగోపాలాచారిగారిని బలవంతముచేసి ఎన్నికలలో దింపెదరు [ప్రకాశంగారు ప్రధానమంత్రియైపోతారేమోయని?] డాక్టరు సుబ్బరాయనుగారట. పట్టాభిమూర్తిగారుమాట్లాడుచూ తాను రెండుసెలలక్రితం అచారిగారితో మాట్లాడుచు రాజాజీ అఖిలభారత కాంగ్రెసునాయకులు అయితీరవలెనని ఒత్తి చెప్పిరట మాదితిరా! తమరులు ఒకరికొకరు ఆంధ్రులు కొన్నట్లు [illegible] కార్యసాధన కై ఎట్లు బతేయుచుందురు. ఆంధ్రులారా! ———! .... ఆచారిగారు మహాసభలో మాట్లాడుచు "ఇప్పుడు ఎన్నుకోబడిన కార్యనిర్వాహకులను రాబోయే మంత్రివర్గ నిర్మాణమునకు యెట్టిసంబంధముకలేదు కానుండియు ప్రకాశంగారిపుండియు వార్తాపత్రికలు తీసుకొనుచున్నది. గత కాంగ్రెసులో చిత్తరంజనదాసుతో శాసనసభ ప్రవేశములనాడే పోరాడానో కనుక్కొచ్చిన రాజగోపాలాచారి, రెండుసార్లు గాంధీనోసుచున్నారని ప్రకటించెను. చాటు [illegible] రాజగోపాలాచారి [illegible] ఆకాంక్షగా [illegible] ఆయనన్నికలలోనికి [illegible] ఆంధ్రులకొరకు ప్రకాశంగారు [illegible]

కూడ తెలుసుకొనుటకు చర్చలని ప్రాతినిధ్యమును కోజన నిజముగా విశ్వసించవచ్చును.

* * * *

బెంగుళూరునుండి అజ్లాబోర్డు ప్రెసిడెంటు హెచ్. ఆర్. గుర్రువారెడ్డి, కోలారు జిల్లాబోర్డు ప్రెసిడెంటు కె. చంగల్రాయరెడ్డి మైసూరు నాణిజ్యసంఘము తరపున బెంగుళూరు పురపాలకసంఘాధ్యక్షులు పొందినట్టి రావుశెట్టిగారు మైసూరురాష్ట్ర శాసనసభ్యులుగా నెన్నుకోబడిరని వినుట కొనెందమగుచున్నది. మైసూరులోకూడ ఆంధ్రప్రతిష్ఠ క్రమముగ వర్ధిల్లుచున్నది.

మద్రాసు పురపాలకసంఘమునకు క్రొత్త ఖాళీయైనస్థానమునకు జరుపఎన్నికలలో ఇచ్చా జగన్నాథదాసు పంతులు [అడ్వకేటు] గారిని కమలకాంతి కాంగ్రెసు సదస్యుమువారి నియమించిరి. జగన్నాథదాసుగారు (పూర్వం ఒరంపురం) ఆంధ్రులైనా చాలకాలమునుండి రాజగోపాలాచారిగారికి నాయకత్వముక్రింద తమిళకాటికాంగ్రెసులోని ముఖ్యపాత్రగా ఖ్యాతి గాంచుచున్నారు. పరులుగారు ప్రకటనలకు ప్పేటుటకుండగనే గొప్ప సేవచేసి నేయుచున్నారు. అనగా దక్షిణి, లక్ష్మీపతి జగన్నాథదాసుగార్ల తమిళనాటికాంగ్రెసుకు దక్షతగా చెల్లిరన్న మాట.

* * * *

బళ్ళారిలో ఉన్నారి సుబ్రహ్మణ్యం (అడ్వకేటు) గారు కర్నాటక రాష్ట్రీయకాంగ్రెసు సంఘాధ్యక్షులుగా యున్నారు. సుబ్రహ్మణ్యంపంతులువంటి నిరంతర దేశసేవకుని ఆంధ్రరాష్ట్రీయసంఘములో సంపాదించుకొలేకపోయిని. సుబ్రహ్మణ్యంగారికి కర్నాటకములో మంచి పలుకుబడియున్నది.

* * * *

కాంగ్రెసు ఎన్నికలయినవి. నేను కాంగ్రెసువాదినే. నాయకులలో ఏదైనా లోటు

గాని, పక్షపాతముగాని యున్నచో దానిని విమర్శించవచ్చును. కాని కాంగ్రెసు నిర్ణయములనుమాత్రము నుల్లంఘించకూడదు. సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు నాయకుడు శ్రీగోవింద వల్లభపంతు గారు భారతకాంగ్రెసు కార్యకారిణీ సంఘముతోకూడ తన అభిప్రాయమునిచ్చుచూ అకేంద్ర పా [illegible] జాతీయ [illegible] ఖ్యాతి వహించియుండెను. ఆ రాష్ట్రీయ సంఘ నాయకులు నిరంతరులై, రాష్ట్రీయాభివృద్ధి కాంగ్రెసుపక్షమే యభిప్రాయమును తెలుసుకొనుటకుముందే వారు కార్యసంఘములలో నిర్ణయములను చేయుచున్నారట. పరేవాని కటుపడంది. మొన్న సర్దారు వల్లభాయిపటేలుగారు పత్రికలలో ఒకఅభిప్రాయమునిచ్చుచూ దక్షిణాదిలో కాంగ్రెసువిజయమునకు రాజగోపాలాచారిగారు ప్రధానకారణమట (శ్రీ ఎం సత్యనారాయణ కేసరినాయుడు అలుగుగారు [illegible] ప్రత్యేక కాంగ్రెసుఅధ్యక్షులు సెగిరట. ఆంధ్రరాష్ట్రమునుండి ఒక్కపధానమంత్రిని ఒక పూర్వపుఖాయకుడు రాష్ట్రీయ శాసనసభాధ్యక్షుని కలుగుచు గొప్పజనాభిమానముంది కాంగ్రెసువారు ఓడించిరి. ఆయనదర్పణములో రాష్ట్రీయసంఘాధ్యక్షుడు ప్రకాశంగారిని టంగుటూరి ప్రత్యేకముగ ఎందుకు పొగడలేదు? ఆచారిగారు పటేలుగారు [illegible] చాలుమలం కొనవచ్చును. పెద్దనాయకులలో యిట్టి పక్షపాతవాక్యములు ఆక్షేపణీయములు. జగద్గురు వల్లభాచారిగారు ఆంధ్రులనియు వారి శిష్యపరంపరలో గుజరాతీయులున్నారనియు వల్లభాయిగారు అభిప్రాయకారిలో వాకిట్టియుండవరనియు పటేలుగారు గ్రహించలేకపోయిరి!

* * * *

వెనుకవ్రాసినట్లుబ్ భక్తవత్సలం—రాదా పెటారపాటు. అతను జన్మినవాడు, ఎం. భక్తవత్సలం నాయుడు అరవర్యారు— కాంగ్రెసువాది.

———

ని. ఘ. వ. నైజాం స్టేటు రైల్వే

శ్రీరామ నవమి ఉత్సవము

భద్రాచలములో

తగ్గింపు రిటర్న్ టిక్కెట్లు

౧౯ ఫిబ్రవరి 1937 నుండి 19 ఏప్రెల్ 1937 వరకు రెండుంబాలు కలుపుకొని త్రితరగతి టిక్కెట్లు, ఈరైల్వేమీద అన్ని ప్యాసింజరుబండ్లలో రెండు ప్రయాణికులకు ఒకటిన్నర ప్రయాణపుచార్జి మాత్రమే యీ క్రిందివిధముగా యివ్వబడును.

త్రూబుక్కింగు

ఈరైల్వేలో ఏజంక్షనుమీదుగానైనను భద్రాచలంరోడ్డుకు.

లోకల బుక్కింగు

ఈరైల్వేలో భద్రాచలంరోడ్డునుండి 100 మైళ్ళదూరముల [illegible] ఏ స్టేషనువద్ద నుండియైనా-

షరా: 100 మయిళ్ళుగాని అంతకు తక్కువగాని దూరములవారు, రాను పోనుచార్జి 101 మయిళ్ళకగు తగ్గింపుచార్జికన్న తక్కువగాయున్న యెడల 101 మయిళ్ల చార్జియిచ్చి టిక్కెట్టు తీసికొనవచ్చును.

3 వతరగతిలో 101 మయిళ్ళకు తగ్గింపుచార్జి రూ 2—13—0

ఈ రిటర్న్ టిక్కెట్లు 30 ఏప్రియల్ 1937 అర్ధరాత్రిలోగా ప్రయాణములు ముగించుటకుమాత్రమే ఉపయోగించును. ఈరిటర్న టిక్కెట్లు యం. యస్. యమ్. రైల్వేమీదా కొన్నిస్టేషన్లనుండి బెజవాడమీదుగా రెండువైపుల ప్రయాణము [illegible] ప్రయాణమునకే టిక్కెట్లు యివ్వబడును.

మొకటేనని తెలుపును.

"క్రైస్తవులలోగల చిల్లరభేదములకు చెందిన వాగ్వాదములను ఏకాభిప్రాయులు కానివారు లనిజమే." అని ఆపాదిరి అనెను.

"మరి ఇక మీరడుగుచున్నది వాస్తవముగా తేలింపవీలుగానిది యగును. క్రైస్తవమతమును, ఇస్లాంమతమును ఏకేశ్వరసిద్ధాంతమందు విశ్వాసముగలవికదా, అవికలిసియున్నవా యని నేను ప్రశ్నించగా మహమ్మదీయమతమునకు నా సమాధానము. క్రైస్తవమతము సర్వజనులకు చెందినదనునది నా తలంపు. ఒకే వానితో చివరకు మొకటే గలదు. నిజము. హిందువులు అనేకేశ్వరసిద్ధాంతమును వప్పుకొనినవారనియే యొప్పుకొనెను. వారలువిగ్రహారాధకులనియు తెలుపబడెను. దేవతలు చాలమంది యున్నారని హిందువులనుమాటనిజమే. కాని దేవాధిదేవుడొక్కడే యనికూడ వారందురు. కాబట్టి హిందువులు అనేకేశ్వరులను నమ్మరు. దీని చెప్పవీలులేదు. అనేకలోకములున్నవని వారు విశ్వసించుదురు, నిజమే. మనుష్యులునివసించు లోకమొకటియు, పశువులునివసించు లోకమొకటియు ఉన్నట్లే, ఈజంతువులకంటె శ్రేష్ఠులైనదేవతలుండు లోకమొకటిగలదు. ఆదేవతలను మనము మాయజాలకపోయినను ఆదేవతలున్నారనియే చెప్పవలెను. వచ్చినలోపమంతయు "దేవ" యనుపదమును "దేవత" శబ్దమునకును ఆంగ్లభాషలో "గాడ్" [God] అను పదముకంటె శ్రేష్ఠమైనపదము దొరకలేదు. కాని ఆంగ్లభాషలో "గాడు"మన దేవాధిదేవుడు (God of gods) కాబట్టి నానాదేవతలను చెప్పటకు ఉపయోగించబడిన "గాడ్" అనుపదమువల్ల ఈగందరగోళమంతయు ఏర్పడినది. నేను సంపూర్ణముగ హిందువునయియే నావమ్మకము. కానినేను అనేకేశ్వరసిద్ధాంతమును విశ్వసించను. నాచిన్నతనములోగూడ నాకట్టివిశ్వాసము లేకుండెను. నాకెవరునుగూడ అట్టిబోధ చేయలేదు.

* * * *

విగ్రహారాధన

"విగ్రహారాధన ఏదో ఒకవిధముగ చేయనిది జరుగదు. ముసల్మానుడు దేవాలయమును తప్పనిసరిగా సంరక్షించుటకై ప్రాణత్యాగము సేలచేయవలెను! క్రైస్తవుడు నర్సిలకుపోవును! ప్రమాణము చేయవలసివచ్చినప్పుడు అతడు బైబిలులో ప్రమాణమేల చేయును? నాకు అందేమియు ఆక్షేపణలేదు. మసీదులను, సమాధులను కట్టించుటకు ప్రజ్వలమును ధనమునుఇచ్చుట విగ్రహారాధనకాకున్న మరి ఏమి? రోమనుకాథలిక్కులు మేరీకన్యయెదుటను, సన్యాసులయెదుటను—ఉత్తమోపాకల్పితములగు రాతిబొమ్మలే లేక కాన్వాసుమీదనో గాజుపైననో చిత్రింపబడినపటములలో—పూజించి ప్రణామము చేయునప్పుడు ఏమి చేయుచున్నారు?"

అందుకుఆక్స్ఫర్డ్ పాదిరి ఇట్లనెను: "నేను నాతల్లిఫోటో నుంచుకొని, ఆమెయందుగల గౌరవముచే దానిని ముద్దాడుదును కాని నేను దానిని పూజించను, సన్యాసులను పూజించను. నేను భగవంతునిపూజించునప్పుడు. ఆతడు సృష్టికర్తయనియు, సకలమానవులకంటె ప్రధానుడనియు అంగీకరింతును."

"అవునుగాని, మనము పూజించునది రాయిగాదు, లోహమోహముల లోని లేక లోహనిగ్రహములలో—అవిగ్రహము ఎంతమొరటుదైన నేమి—గల భగవంతుని మనము పూజించుచున్నాము."

"రాముడు గాక రాళ్లనే భగవంతుడని పూజించుటగాదా?"

"అట్లుకాదు తెలుసుకొనవలెను. వారలు ప్రతిమ నెదుట భగవంతుని పూజించుచు, దేవునివైపు దృష్టిని సారించుచు ఆసమయములో మనసుపెట్టుదురు. మీ ప్రశ్నయే మరియొకటికాదా? మీరు ఈ దృష్టాంతమును వివరించుటకు ప్రయత్నించుచున్నారు, క్రైస్తవులును ముసల్మానులును తమతమ విగ్రహారాధనలో భగవంతునితో సంబంధముగలిగి యుందురనుకొనుచున్నారు. వారేకేశ్వరయందు నమ్మకము గలవారైనను ముసల్మానులు

మసీదు ప్రవేశించునప్పుడు భక్త్యుద్రేకపరవశులగుటలేదా! ప్రపంచమంతయు ఏలమసీదుకాదు! మన హృదయము ఆకాశమంతా పవిత్రమేమి! అదిమసీదుకంటె ఏమాత్రమైనను తక్కువయా? అయినను ముసల్మానుల భావనలు తేటతెల్లముచేయుటకు సాహిత్యములో నాకుసానుభూతిగలదు. వారలుభగవంతుని చేరుటకు తమమార్గము. అట్లేవంతుదే హిందువులు తమపద్ధతిలో ఆరాధన చేయుచున్నారు. ఇంతకు మనము అభిగమించుటకు వేరువేరు మార్గములు భిన్నములు. కానిదానిచే భగవంతుడు భిన్నుడుకాడు."

"కాని క్రైస్తవులు భగవంతుడు తమకు నరియైనమార్గమును చూపినట్లు చెప్పెదరు."

"మీరు భగవంతునియిచ్చి బైబిలుఅనుదాని పుస్తకమందేయున్నట్లును ఇతరములయందు లేనట్లును ఏలనమ్మవలెను!"

"జీసస్ తానుభగవంతుని సందేశమును అనుగ్రహించి మార్గమును పరిగ్రహించినట్లు రుజువుచేసెను."

"మహమ్మదు కూడ అదేమాట యనెను. క్రైస్తవులు చెప్పినది నమ్మినచో, ముసల్మానులు చెప్పినదియు, హిందువులు చెప్పినదియు కూడ నమ్మవలసియుండును."

"అయితే మహమ్మదు తాను అద్భుతములనేమియు చేయజాలనని చెప్పియుండెనుగదా!"

"చెప్పలేదు, అతడు భగవంతుడున్నాడని విచిత్రములచే నిరూపించదలచలేదు. కాని అతడు తనకు భగవంతునినుండి సందేశము వచ్చినట్లు చెప్పెను".

ఎవరుగాని దానినిగూర్చి ఆలోచించినచో, మానవుని మతమాధ్యము ఎంత సామాన్యమైనది ఎంతఅవ్యాజ్యమైనదిగ నుండునో మాకు? "ఒకమతమందు పెద్ది అభివివేకముగల ప్రతివాదును తనమతమే సర్వకాల సర్వదేశములందును అన్నిటిలోను అగ్రస్థానమువహించుదానినిగ చేయుననెవని యూహించుచుండునని కలకత్తాలో సర్వమత సమావేశములో రవీంద్రనాథ టాగూరు గురుదేవుడు చెప్పియుండెను, "అందుచే, భగవంతుడు తన ప్రేమను ఎంతటిదైనను గాని ఔదార్యముతో నే చూపునదియు, అనన్యప్రాప్తము మానవులకు దర్శనమిచ్చి నానావిధములతో ఎప్పటినో ఒకసందు లేదనుటకు అసమ్మతముగ జాగిపోవునది కానిదియు చెప్పగా, జారిలసి కష్టమునిపించును. ఎప్పటికైనను స్వమతాభినివేశపు పిచ్చి ప్రపంచమంతటను ప్రవాహముగ వ్యాపించి, మానవస్థలము మునిగినచో, భగవంతుడు తనబిడ్డలను పతితులను గాకుండ సంరక్షించుటకై మరియొక నోవా నౌకను (Noah's ark) సృష్టించవలసి యుండును."

— —

The best medium for reaching 7 million Andhras, of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

నిజాంరాష్ట్రము ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వ్యాపారాభివృద్ధికి సాధనము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | **Thursday 18—3—1937** | **No. 85**

యుద్ధము

వాలెన్షియా: మార్చి ౧౩:—

గాడలాజారాను ముట్టడించుచున్న ఇటలీ సైనికులకు అపజయములు కలిగినవి. ప్రభుత్వవిమానములు వారిని ఘోరముగా దునుమాడినవి. ప్రభుత్వసైనికులు విద్రోహులను ముందుకురానివ్వక అడ్డగించిరి. అరగాన్ రోడ్డుపై మాడుమైళ్లదూరము అక్రమించినారు.

వాలెన్షియా. మార్చి ౧౪:—

జరామా యుద్ధరంగములో విద్రోహసైనికులు ఘోరముగా పోరాడినారు. మాడుఆశ్వికదళములు నాశనమైనవి.

సీగుంజా: మార్చి ౧౪:—

ఈశాన్యభాగమున వర్షము అధికముగా కురిసినది. చుట్టుపట్ల ప్రదేశమంతయు సీటిమయమై బురదబురదగానున్నది. సైనికులు యుద్ధము చేయలేక పోవుచున్నారు. విద్రోహులు వాలెన్సియారోడ్డు అక్రమించుటకు ప్రయత్నించుచున్నారట.

మాడ్రిడ్: మార్చి ౧౪:—

నిన్న ఆక్రమించిన బాటములను ప్రభుత్వమువారు ఎట్టి ఇబ్బడిలేక బలపరచుకొనుచున్నారు. ఈరోజంతయు శాంతముగాగడచినది.

గడలాజారా యుద్ధరంగములో ప్రభుత్వవిమానములు విద్రోహసైనికులతో ఘోరముగా పోరాడినవి. టి. రేహలాక్ ను విద్రోహులు వదలి పలాయనమొనర్చిరని తెలియుచున్నది. చాల యుద్ధసామగ్రి ప్రభుత్వము వారికి స్వాధీనమైనది.

మాడ్రిడ్; మార్చి ౧౫:—

నేడు మాడ్రిడురంగమున రెండుపక్షములవారు యుద్ధకార్యములు మానుకొని తమసంరక్షణకు ఏర్పాటులను చక్కబరచుకొనుచున్నారు. గడలజరరంగమునందున్న వారముగినములు తీవ్రయుద్ధము జరిగినపిమ్మట రెండుసేనలు నేడు విశ్రాంతితీసికొనుచున్నవి. జరామురంగమునమాత్రము తిరుగుబాటుదారుల సంరక్షణ ఏర్పాటులను ధ్వంసముచేయుటకై ప్రభుత్వవైమానికులు విమానములనుండి బాంబులు పడవేసిరి. ఒవిడరంగమున ఉభయసేనలకుతీవ్రముగ యుద్ధము జరుగుచున్నది.

బార్సిలోనా: మార్చి ౧౬:—

విప్లవకారులు విమానముల ౫ నేటిదినము బార్సిలోనానగరముపై తిరిగి కొన్ని బాంబులు పడవైచెను. కొంత ప్రాణనష్టముకలిగెను.

సాలమాంక: మార్చి ౧౬:—

గుడలజారాందగ్గరమున తమసేనలకు విజయము కలిగినదని తిరుగుబాటుదారులు ప్రకటనగావించుచున్నారు. ... దక్షిణభాగమున కడాజాంద ... మునందు తిరుగుబాటుదారుల సేనలయందున్న ౪౦౦౦ సైనికులలో ౩౦౦౦ మందిపై సైనికులు మరణించిరని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

లండను: మార్చి ౧౭:—

గుడలజరరంగమున ... ప్రభుత్వవిమానములు విప్లవకారులపైన బాంబులను వేసెను. ... [illegible]

స్పెయినులో యుద్ధము

జాతిసమితికి స్పానిష్ విదేశాంగమంత్రి ఫిర్యాదు

జనీవా: మార్చి ౧౩:—

స్పెయినులో విద్రోహపక్షమున ఇటాలియను సైనికులు పోరాడుచున్నారని స్పానిష్ విదేశమంత్రి డెల్వాయో జాతిసమితికి ఫిర్యాదు చేసెను. ప్రస్తుతము జరుగుచున్న యుద్ధములో మాడునల్లచొక్కాల సైనికదళము, మరియొక విట్టోరియో సైనికదళము ఇటలీయసేనానాయకుల నాయకత్వములో పోరాడుచున్నవట. సైనాలుగు దళములేకాక రెండు జర్మను, ఇటలీయసైనికదళములు, ఠ మోటారుసైనికదళములు విద్రోహపక్షమున పోరాడుచున్నవట.

జనరల్ మియాజా పైపన్నాగము

మాడ్రిడులో మియాజా సేనానిని అపహరించుటకు జరిగిన పెద్దకుట్ర బయటపడినది. ఫాసిస్టుపార్టీలలోను సిండికలిస్టులలోను చీలికలు కల్పించునటులకూడ కుట్రజరిగినదట. కొంతమంది పోలీసువారినికూడ కలిపి ౩౦ మందిని అరెస్టుచేసినారు.

స్పెయిను దేశపు ప్రధానమంత్రి ... ఇగ్లిసాస్ గోమెజు సివిలియుద్ధము ముగియుటకు ... ఆతలమంది స్పెయినుప్రజలు మరణింపగలరని తలచుచున్నారు.

అంతర్జాతీయ స్థాయిసంఘము

లండను: మార్చి ౧౬

నేటిదినము అంతర్జాతీయ స్థాయిసంఘము ... ఇటలీజర్మనీ ప్రతినిధులకును తీవ్రమగు భిన్నాభిప్రాయము ఏర్పడినది. స్పెయినుక్యాంకివారి బంగారపునిధి విదేశములందు దాచియుంచుచుండిరని, స్పెయినులో యుద్ధము కొనసాగించుటకై ఈబంగారము స్పెయినుప్రభుత్వము వారికి చేరకుండునట్లు తగుకట్టుదిట్టములను గావింపవలయుననియు ఇటలీ జర్మని ప్రభుత్వములు ... విచారించుచుండెను. కాని రష్యా ప్రభుత్వము వారీసూచనను ఖండించుచు ఈవిషయమై స్పెయినుప్రభుత్వమువారికిగల హక్కులను తొలగించుటకు సాయిసంఘమువారికి అధికారము లేదనిరి. ఇది మిగులముఖ్యమగు విషయమనియు ఈవిషయమై నిర్ణయముకొనినచో ఇతరవిషయములనుగురించి చర్చ సలుపవీలుపడదనియు జర్మనిఇటలీ ప్రతినిధులు నేడు అభిప్రాయము తెలిపిరి. ఈవిధముగ ప్రతిష్టంభనమేర్పడినది.

నిర్బంధ సైనికసేవ

వాలెన్షియా: మార్చి ౧౬:—

... సంవత్సరము లవయస్సు చేరినవారిని ... ప్రభుత్వమువారు ప్రకటించిరి ... స్పెయినుప్రభుత్వము వారు ప్రకటించిరి ... యువకులు ... ఆయుధములు ... సైనికశాఖ కార్యాలయములు ... దరఖాస్తు చేసిరి.

అమెరికా ప్రజలకు స్పెయిను రాయబారి విన్నపము

వాషింగటను:- మార్చి ౧౬:-

వాషింగటను నగరమునందలి స్పెయినురాయబారి అమెరికామంత్రి కార్డెలుహాల్ గారికి క్రిందివిన్నపమునంపిరి:-ఇటలీసేనలు స్పెయినులో విప్లవకారుల సేనలతోకలిసి యుద్ధముచేయుచున్నవి. ఇటలీసేనలు స్పెయినుపై దండెత్తివచ్చినవనియే చెప్పవచ్చును.

స్పెయిను ప్రభుత్వమునకు బ్రిటను ఫ్రాన్సుల సహాయము

లండను: మార్చి ౧౪

స్పెయినుయుద్ధమునందు బ్రిటనుఫ్రాన్సుప్రభుత్వముల సహాయము పొందుటకై స్పెయిను ప్రభుత్వమువారు కొన్ని సూచనలు గావించిరని విప్లవకారులొక ప్రకటన గావించిరి. స్పెయినువారి మొరాకోలో కొన్ని హక్కులను బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములకొప్పగించుటకు స్పెయినుప్రభుత్వమువారు సిద్ధముగనున్నారనియు, బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములు స్పెయినుప్రభుత్వమునకు యుద్ధమునందు అన్నివిధముల సహాయము సలుపవలయుననియు స్పెయినువిదేశాంగమంత్రి డెల్వాయోగారు ... తేదీన వెనిఫాలో బ్రిటను ఫ్రాన్సు విదేశాంగమంత్రులకు ఈ ... సందేశము పంపెను ... రట.

స్పెయిను ప్రభుత్వమువారు ఇట్టిసూచనగావించిరనియు నిజమనియు ఇంతవరకు రెండుప్రభుత్వములు ఎట్టిప్రత్యుత్తరము పంపలేదనియు రూఢిగ తెలియుచున్నది. ఈసూచనలను అంగీకరించుట ఒడంబడికలకు విరుద్ధమగుకార్యమగుటచే బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములు ఈసూచనలను అంగీకరింపవని తెలియుచున్నది.

హాలండు ప్రభుత్వమువారి ఆగ్రహము

హేగు: మార్చి ౧౩:—

కెనరలు ద్వీపములోగాని మెడిటరేనియను సముద్రమున హాలండునావలను అడ్డగించి సోదాచేయుచున్నారు. కొన్నిసమయములందు ఈ నావలయందున్న సరకులను స్వాధీనపరచుకొనుచున్నారు. హాలండుప్రభుత్వమువారు అభిప్రాయపడుచు ఇట్టిని మరల జరుగకుండునట్లు పరీక్షించుటకు మెడిటరేనియను సముద్రప్రాంతమునకు కొన్ని యుద్ధనావలను పంప తీర్మానించుకొనిరి. జావాయుద్ధనావ మెడిటరేనియను ప్రాంతమునకు పంపబడెను. రేపటిదినము ఒకనావ పంపబడునట.

విప్లవకారులకు జర్మనీసహాయము

లండను: మార్చి ౧౩:_

... జర్మనీనావలు ఆంట్వర్పురేవులో ... యుద్ధసామగ్రితో నింపబడియున్నవనియు ... తిరుగుబాటుదారుల రేవులకు ప్రయాణమగుననియు స్పెయినుప్రభుత్వమువారు బ్రిటను విదేశాంగకార్యాలయమునకు తెలియజేసిరి.

సుప్రసిద్ధ ఆంధ్రులకు ఆంధ్రవిద్యాపీఠ బిరుదములు

విశాఖపట్టణము: మార్చి ౧౩:—

ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రత్యేకపట్టప్రదానోత్సవము విశాఖపట్టణమునకు ౧౩ తేదీనజరిగెను. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు [?] ప్రోఛాన్సెలరు జయపురమహారాజా [డి. లిట్]గా సభ్యత్వమవహించిరి. తత్సందర్భమున ఈదిగువ పేర్కొనబడినవారికి "డి.లిట్" గౌరవబిరుదము తీయబడెను:—

గౌ॥ రాజా సర్ రావు శ్వేతాచలపతి రామకృష్ణరంగరావు కె.సి ఐ.ఇ. [స్వయముగరాలేదు]

గౌ॥ రా॥ ఒ॥ సర్ కే.వి. రెడ్డి [కే.టి.]

సి.ఆర్. రెడ్డిగారు (క్రొంటుర్)

గౌ॥ ఈ. రాఘవేంద్రరావుగారు [సంయుక్తరాష్ట్రములు]

కళాప్రపూర్ణ బిరుదములు [కే. పి.]

ఈక్రింద తెలుపబడినవారికి కళాప్రపూర్ణ గౌరవబిరుదము లొసగబడెను:—

౧ మహామహోపాధ్యాయ కపిస్థలదేశాచార్లుగారు (స్వయముగరాలేదు.)

౨ మహామహోపాధ్యాయ తాతాసుబ్బరాయశాస్త్రిగారు.

౩ మహామహోపాధ్యాయ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు.

౪ జనసుంచి శేషాద్రిశర్మగారు.

రషియా బంగారపు నిలువ

రషియా బంగారపు నిలువ ఒక్క అమెరికాతప్ప ప్రపంచమునందలి ఇతరరాజ్యముల బంగారపునిలువకన్న అధికము మున్నదని రషియా అధికారులు ఒకప్రకటన గావించిరి.

వివరములు ప్రకటింపబడలేదుగాని ౧౪౦౦౦ లక్షలపౌనుల విలువగలబంగారపునిలువ రషియాకున్నదని అంచనావేయబడుచున్నది.

ఫ్రాన్సు సంరక్షణకు ఋణము వెంటనే దొరకుట

ఫ్రాన్సుసంరక్షణకు ఋణముగాను ప్రభుత్వమువారు విక్రయమునకు తెచ్చిన ౫౦౦౦౦ లక్షల ఫ్రాంకుల ఋణపత్రములన్నియు ఒకేరోజున విక్రయమైనవని తెలియుచున్నది. కాని ఈవిషయమై అధికారులు పూర్తివివరములను ప్రకటింపలేదు. మంగళవారము రేపు గురువారము నాడుమరల ౨౦౦౦౦ లక్షలఫ్రాంకులు ఋణపత్రములు విక్రయమునకై మార్కెటునందుంచుదురని తెలియుచున్నది.

గోలకొండ కవులసంచిక

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. [illegible] Reddy